## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 08 జూన్, 2026 | పేజీలు :06

# మృగశిర రాకతో.. రైతన్నకు ఉత్సాహం!





వివరాలు మెయిన్‌లో...

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు అండగా మంత్రి సీతక్క



వివరాలు మెయిన్‌లో...

### మొబైలు ఫోన్ విషయంలో మనస్తాపం..

# విద్యార్థిని ఆత్మహత్య



**ప్రజాపక్షం/గూడూరు;** ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఓ యువతి కుటుంబంలో జరిగిన చిన్నపాటి వివాదాన్ని మనసుకు తీసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన బొడ్డు బిందు (23) హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీలో ఎంఎస్సి ఫిజిక్స్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది.ఆమె తల్లిదండ్రులు బొడ్డు రాములు కరుణశ్రీ కుటుంబంలో ఇద్దరు కూమారులు ఒక కుమార్తై ఉండగా బిందు చిన్న సంతానం యూనివర్సిటీకి వెళ్లేందుకు కొత్త మొబైల్ ఫోన్ కొనివ్వాలని బిందు తన తండ్రిని కోరినట్లు సమాచారం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెంటనే ఫోన్ కొనివ్వలేమని ఇంట్లో ఉన్న ఫోన్‌ను కొంత కాలం ఉపయోగించుకోవాలని తండ్రి సూచించినట్లు కుటంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం పై మనస్తాపానికి గురైన బిందు శక్రవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లీపోయినట్లు తెలుస్తోంది. శనివారం ఉదయం కుటుంబ సభ్యులు వెతకగా ఇంటి సమీపంలోని దగ్గరలో ఉన్న బావిలో ఆమె మృతదేహం కనిపించినట్లు సమాచారం .దీంతో కుటంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఘనటపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘూటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాదీనం చేసుకోని పోస్టుమార్టం చేసి ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.యువతి ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బీరన్న కళ్యాణోత్సవాన్ని నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలి

### పెద్దకోడెపాక కురుమ పెద్ద అమ్మ తిరుపతి

**ప్రజాపక్షం/శాయంపేట :** శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని కురుమ కులస్థులు ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన కుల పెద్దమనిషి అమ్మ తిరుపతి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి (నైవేద్యం) సమర్పించుకునే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు.అయితే ఈ సంవత్సరం గ్రామ సర్పంచ్ సమక్షంలో అన్న మహేందర్ వ్యక్తిగత స్వలాభం కొరకు కులాన్ని రెండు వర్గాలుగా విభజించి, "కుల చిట్టి" పేరుతో పెద్దమనిషి ఎన్నిక నిర్వహించడం గ్రామంలో తీవ్ర వివాదానికి దారితీసింది.ఈ ప్రక్రియలో గ్రామ సర్పంచ్ ప్రత్యక్ష పాత్ర పోషించగా, అనంతరం స్థానిక పోలీసు అధికారులు కూడా ఒక వర్గం అభిప్రాయాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని ఉగాది పచ్చడిని రెండు వర్గాలు విడివిడిగా నిర్వహించుకోవాలని సూచించడం పలు అనుమానాలకు తావిస్తోందని కురుమ పెద్ద అమ్మ తిరుపతి తెలిపారు. అదేవిధంగా, శ్రీ బీరన్న–కామరతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అనంతరం, కొందరి ప్రభావానికి లోనై స్థానిక అధికారులు పండుగ నిర్వహణను అడ్డుకున్నారనే ఆరోపణలు గ్రామ ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. పండుగ తేదీలను పలుమార్లు నిర్ణయించి, తిరిగి వాయిదా వేయడం లేదా రద్దు చేయడం వల్ల భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని గుడి ప్రాంగణ భూమి, గ్రామ పంచాయతీ పరిధిలో లేకపోయినా, "గ్రామ కమిటీ తీర్మానం" పేరుతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్న తలెత్తుతోందని, ఆ తీర్మానం ప్రతిని ఇప్పటి వరకు ఎందుకు బహిరంగపరచలేదు? బాధిత వర్గానికి ఎందుకు అందజేయలేదు? అని కురుమ పెద్ద అమ్మ తిరుపతి ప్రశ్నించారు.గతంలో జరిగిన గ్రామ సభలో ఆర్డీవో, ఏసీపీ సైతం గ్రామంలో నెలకొన్న వివాదాలకు ఒకే ఒక్క వ్యక్తి కారణమని బహిరంగంగా వ్యాఖ్యానించిన విషయం గ్రామ ప్రజలకు తెలిసిందే.

అదే విధంగా ఆరోజు గ్రామ సభలో పండుగ మే 31 లోపు కల్సి చేసుకోండి... కల్సి రాని సందర్భంలో విడి విడి గా చేసుకోండి అని స్పష్టంగా చెప్పినారు. అదేవిదంగా ఎవరన్నా పండుగ ఆపడానికి ప్రయత్నం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.కానీ అన్న మహేందర్ అతని అనుచరులు ఆపడా నికి ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేసినప్పటికిని ఎలాంటి చట్ట పరమైన చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం ఎందుకు ఏకపక్షంగా కనిపిస్తున్నాయనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. కాగా సర్పంచ్ చేసిన తీర్మానం వ్యక్తిగత నిర్ణయమా? లేక నిజంగా గ్రామ కమిటీ తీసుకున్న నిర్ణయమా? అని,గ్రామ సభ తీర్మానం ఉంటే దానిని బహిరంగపరచడానికి అభ్యంతరం ఏమిటని,కులాన్ని రెండు వర్గాలుగా విభజించిన తర్వాత, ఎవరి సంప్రదాయం ప్రకారం వారు పండుగ నిర్వహించుకుంటామంటే దానిని అడ్డుకునే అధికారం ఎవరికుంది? అని, వాట్సాప్ ద్వారా అన్న మహేందర్, అతని అనుచరులు అవమానకర పోస్టులు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని పలుమార్లు వ్రాత పూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక ఎస్ఐ గారు ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అవి, గ్రామంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన జరుగుతోందా? లేక కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం మాత్రమే నిర్ణయాలు తీసుకుంటున్నారా? అని పెద్ద కురుమ అమ్మ తిరుపతి ప్రశ్నించారు.ఒక్క వ్యక్తి కారణంగా ఒక కులాన్ని రెండుగా చీల్చడం బాధాకరమని, అంతేకాకుండా, శాంతియుతంగా తమ సంప్రదాయాలను కొనసాగించాలనుకునే ప్రజలను అడ్డుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోందని పెద్ద కురుమ అమ్మ తిరుపతి తెలిపారు.ఈ అంశాలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, గ్రామ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా, కుల పండుగలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చట్ట సభల్లో మాట్లాడటం జరిగిందని దాన్ని పలు సందర్భాల్లో సూచించిన విషయం విదితమేనని,కావున అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించి, శాంతి భద్రతల పేరుతో పండుగను వాయిదా వేయకుండా, కుల ఆచారాలు సంప్రదాయాలను గౌరవిస్తూ గతంలో ఉగాది పండుగను ఇరువర్గాలు విడివిడిగా నిర్వహించుకున్నట్లుగానే, ప్రస్తుతం కూడా బీరన్న–కామరతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చి సహకరించాలని అధికారులను కోరారు.

## గాండ్ల కుల జిల్లా అధ్యక్షుడిగా పిల్లలమర్రి శ్రీనివాస్



**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** అఖిల గాండ్ల తేలికుల సంఘం(ఎజిటిఎస్) జిల్లా అధ్యక్షుడిగా నర్సాపూర్ గ్రామానికి చెందిన పిల్లలమర్రి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం, యునెస్కో గుర్తింపు పొ ంది ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లుతున్న రామప్ప దేవాలయం గార్డెన్ లో జిల్లా కులస్తులందరూ స మావేశమై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. (ఎ జిటిఎస్) రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లెపల్లి అన్నపూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి రా ము ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో గాండ్ల కు ల సంఘానికి ప్రధాన కార్యదర్శిగా గనిశెట్టి రా జు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా సర్వ వెంకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల అభివృద్ధి కోసం తమ శాయా శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లలమర్రి శివ, సతీష్, సమ్మయ్య, భద్రయ్య శ్రీనివాస్ ,భిక్షపతి, సర్వ సాంబయ్య ,రాజు, శివుడు, శీలం ఉమా, స్రవంతి. జగదాంబ, స్వరూప, హాసిని, అక్షయ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలి



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని వరంగల్ జిల్లా నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్సింగ్ అన్నారు . ఆదివారం మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో గ్రామ పార్టీని ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్సింగ్ తెలిపారు . గ్రామ పార్టీ అధ్యక్షుడిగా మామిండ్ల పోషాలు ,ఉపాధ్యాక్షుడు కోమాండ్ల రాంషా ,కార్యదర్శి గాదం రవి ( పాల ) కోశాధికారులు నూటెంకి మొగిళి ,గాదం కుమారస్వామి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కీసరి శంకర్ ,ఉపాధ్యాక్షుడుకందికొండ నాగరాజ్ ,కార్యదర్శి మామిండ్ల రాజు , సోషల్ మీడియా ఇంచార్జీగా మేకల అనిల్ లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చరణ్సింగ్ తెలిపారు . ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డితో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు . ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి అందేల చూడాలని ,గ్రామ పార్టీ ముందుండి ఎంపిక ప్రక్రియను ఇందిరమ్మ కమిటీతో కలిసి పని చే య్యాలన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు కొలిపాక రఘుపతి ,మాజీ సర్పంచులు మామిండ్ల కొంర య్య ,కోమాండ్ల రంగయ్య ,వార్డు సభ్యులు కందికొండ కృష్ణ ,నానబోయిన స్వామి ,గాదం కుమార్ ,గాదం రమేష్ ,సింగిరెడ్డి రవి ,మాజీ ఉపాధ్యాక్షుడు కీసరి రవిలు పాల్గొన్నారు .

## విద్యుత్ షాక్‌తో రెండు ఆవులు మృతి

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** విద్యుత్ షాక్‌తో రెండు ఆవులు మృతి చెంది సుమారు 1లక్ష 70 వేల నష్టం జరిగిన సంఘటన భూపాలపల్లి మండలం బావు సింగ్ పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని లక్ష్మీ పురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. బాధిత నిరుపేద రైతు దేదావత్ స్వామి, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మేత కోసం గ్రామ సమీప పోలాల వద్దకు వెళ్లిన రెండు ఆవులు మేత మేస్తూ ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ వైర్లను తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి. ఘటనలో తమకున్న విలువైన పశుసంపద కోల్పోయిన రైతు స్వామి కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న వారిని కలచివేసింది.

**నష్టపరిహారం చెల్లించాలి:సర్పంచ్ పొనగంటి ముత్తమ్మ**

నిరుపేద రైతు దేదావత్ స్వామి కి నష్టపరిహం చెల్లించాలని బావు సింగ్ పల్లి సర్పంచ్ పొనగంటి ముత్తమ్మ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. లక్ష్మీ పురం గ్రామానికి చెందిన నిరుపేద రైతు దేదావత్ స్వామి కి చెందిన రెండు ఆవులు విద్యుత్ షాక్ తో మృతి చెందడం తో విషయం తెలుసుకున్న సంఘటన స్థలానికి చేరుకొని రైతు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. రెండు ఆవుల మృతి తో స్వామి కుటుంబం రోడ్డున పడిందని కావున పూర్తి విచారణ జరిపి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## బిటెక్ విద్యార్థినికి రూ. 60,000 ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ లోని తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఫైనలియర్ చదువుతున్న వడ్డేపల్లి, హన్మకొండకు చెందిన నిరుపేద విద్యార్థిని కోమల్ల భవ్యశ్రీ కళాశాల ఫీజు నిమిత్తం విద్యఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ రూ. 60,000/ ల చెక్కును అందించి అండగా నిలిచింది. వడ్డేపల్లి టిఎన్జీవోస్ కాలనీ ఫేజ్ 2 లో గల శ్రీశ్రీశ్రీ గజాణన మండలి కమ్యూనిటీ హాల్ లో జరిగిన విద్యఫౌండేషన్ సమావేశంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ మాట్లాడుతూ విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన ఫౌండేషన్ గత సంవత్సరం కూడా పూర్తి ఫీజు చెల్లించిందని, విద్యార్థిని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం కూడా అవసరమైన ఫీజు అందజేసామని అన్నారు. కార్యక్రమానికి హాజరైన ఫౌడేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డిగారు విద్యార్థికి అయ్యే హాస్టల్ ఖర్చులను భరిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అండగా నిలిచిన దాతలు కుందావజ్జల కృష్ణమూర్తి, తిరుపతి రెడ్డిలకు ఫౌండేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో వైద్యుల వాణిరాణి, చింతల కమల, గజ్జెల స్వరూపరాణి, కొక్కుల కృష్ణ,రాపాక సోమయ్య, రాధికనరేందర్, డాక్టర్ శ్రీనివాసు, మంద చంద్రశేఖర్, కాలనీ చైర్మన్ పోరెడ్డి సుధాకర్, కార్యదర్శి పి.రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు...ఓ కుటుంబ స్వప్నానికి చిరునామా



**ప్రజాపక్షం/నెక్కొండ:**సొంతిల్లు అనేది ప్రతి కుటుంబం జీవిత కాల స్వప్నం, ఆ స్వప్నం సాకారమై, ఆనందాల గడప తెరుచుకున్న వేళ నెక్కొండ పట్టణానికి చెందిన మల్లెపాక రజిత సంపత్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదని, ఇది ఒక కుటుంబ భద్రతకు, ఆత్మగౌరవానికి, భవిష్యత్ ఆశలకు ప్రతీక. సామాన్య కుటుంబాలు కూడా గౌరవంగా జీవించేలా సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు నివాస భ ద్రత కల్పించే దిశగా ఇందిరమ్మ గృహ పథకం ఆశాకిరణంగా మా రిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అ శోక్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కు సుమ చెన్నకేశవులు, మాదాటి శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, బండి శివకుమార్, కేవి సుబ్బారెడ్డి, రాచకొండ రఘునాథ్, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వాములు

### ఘనంగా ఎంబిఎ2011-2013 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** కాకతీయ విశ్వవిద్యాలయం ఎంబీఏ 2011–2013 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల విజయాలు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేస్తున్నాయని అన్నారు. వివిధ రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు చురుకుగా భాగస్వాములు కావడంతో పాటు తమ జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు.కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహాచారి మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా వివిధ బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కామర్స్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు దేశ, విదేశాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణమాచారి, ఆచార్య సక్రియ, ఆచార్య రాజేశం, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ ప్రగతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంబీఏ 2011–2013 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సంతోష్, మామిడి రాజేష్, శ్రీను, సురేష్ పచ్చిమట్ల, వేణు కె.గురురాజ్, తదితరులు హాజరై తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.అనంతరం పూర్వ విద్యార్థులు అధ్యాపకులు, సహచర విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై పాత అనుబంధాలను పునరుద్ధరించుకున్నారు. విశ్వవిద్యాలయం, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమ్మేళనం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎఐఎడబ్ల్యుయు రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు బి.పద్మ అన్నారు. ఆదివారం శివ్వంపేట మండలం దొంతి గ్రామ జీవన్ దివ్య గార్డెన్‌లో ఎఐఎడబ్ల్యుయు జిల్లా మహాసభలను జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాదిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ విబి జి రామ్‌జి బిల్లు తెచ్చారని అన్నారు. కేంద్రం తెచ్చిన నూతన చట్టం ఉపాది కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి కూలీ రూ. 800 పెంచాలని డిమాండ్ చేశారు. నరేగాను పాత పద్దతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంధ్రం ప్రజల అకౌంట్‌లలో రూ. 15లక్షలు వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య, జిల్లా అధ్యక్షులు దేవయ్య, జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు మహేందర్ రెడ్డి, కె.నాగరాజు, సహాయ కార్యదర్శి సంతోష్, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మి నర్సయ్య, పిఎన్‌ఎం జిల్లా అధ్యక్షుడు డి.మల్లేశం, ఐద్వ జిల్లా కన్వీనర్ నాగమణి తదితరులు ఉన్నారు.

## జూన్ 10న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

### సిపిఐ నాయకుడు మంద భాస్కర్ పిలుపు

**ప్రజాపక్షం/కేసముద్రం:** మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 10న సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ కేసముద్రం మండల నాయకులు మంద భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. గత 12 ఏళ్లలో బిజెపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువకులను మోసం చేశారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు అప్పగిస్తూ రెడ్ కార్పెట్ పరుస్తున్నాడని, విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. నిత్వావసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టారీతిగా పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల మోడి పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దేశానికి మోడీ చేసిందేమిలేదని, రాబోయే ఎన్నికల్లో మోడీకి పతనం తప్పదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమవుతుందన్నారు. మహిళలకు రూ.2500 ఇంతవరకు ఇవ్వలేదని, 4 వేల పెన్షన్‌ను పెంచలేదని, కొర్రీలు పెడుతూ ఇందిరమ్మ ఇళ్లు సరిగా ఇవ్వడం లేదని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు.

## నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### ఎస్‌ఐ కి వినతిపత్రం అందజేసిన పైడాకుల ఆశోక్



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ ఎస్‌ఐ తాజుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు తనపై నిరాధార ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ఒక పత్రిక తో పాటు ఫిర్యాదు చేసిన బెల్లంకొండ వెంకటేశ్వర్‌రావుపై చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకునేందుకు కొందరు కావాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు బిసి సామాజిక వర్గానికి చెందిన తనను రాజకీయంగా దెబ్బతీయలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు .నాలుగు నెలల క్రితం ఇచ్చిన ఫిర్యాదును ఎలాంటిఆధారాలు లేకుండా ప్రస్తుతం ప్రచురించడం వెనుక ఉద్దేశం ఏమిటో విచారణ జరపాలని డిమాండ్ చేశారు ఆధారాలు లేకుండా వ్యక్తుల పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించే విధంగా వార్తాలు ప్రచురించడం వాటిని సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల తనకు నష్టం కలిగిందని అన్నారు. తన పేరును ఇరికించి డబ్బులు దండుకోవడానికి ప్రయత్నించిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ జిల్లా కార్మిక శాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు సప్పిడి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

### గూడూరు మండలంలోని రౌడి షీటర్లకు కౌన్సెలింగ్:సిఐ వినయ్ కుమార్



**ప్రజాపక్షం/గూడూరు;** ప్రజల్లో శాంతి భద్రతలను పరిరక్షించడంతో పాటు నేరాల నియంత్రణ లక్ష్యంగా గూడూరు మండల పరిధిలోని రౌడీషీటర్లకు గూడూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి వినయ్ కుమార్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేర కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తులు ఇకపై చట్టవ్యతిరేక చర్యలకు దూరంగా ఉండి సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని సూచించారు.గ్రామాల్లో వ్యక్తిగత గొడవలు భూ వివాదాలు బెదిరింపులు దౌర్జన్యాలు లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే కఠన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘూతం కలిగించే ఏచర్యనైనా పోలీసులు ఉపేక్షించబోరని స్పష్టం చేశారు.అలాగే గంజాయి మత్తు పదార్థాలు వినియోగం,అక్రమ రవాణా జూదం మహిళలపై వేధింపులు సామాజిక అశాంతికి దా రితీసే ఇతర నేర కార్యకలాపాలపై ప్రత్యేక నిఘూ కొనసాగుతోందని తెలిపారు.ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిఐ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు.

## ఇన్సూరెన్స్ వ్యవహారంలో మోసగిస్తున్న బ్యాంకుపై చర్యలు

### డిసిఐసి జిల్లా చైర్మన్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు



**ప్రజాపక్షం/తొర్రూరు :** వాహన ఇన్సూరెన్స్ వ్యవహారంలో ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రైవేటు బ్యాంకుపై చర్యలు తీసుకోవాలని బాధితుడు గుండ్ల ఉపేందర్ కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామానికి చెందిన గుండ్ల పద్మ కోదాడలోని ఇండస్ ఇండ్ బ్యాంకులో రూ.12 లక్షల లోను తీసుకొని మారుతి సుజికి ఎర్టిగా కారు కొనుగోలు చేసింది. బ్యాంకులో లోను తీసుకునేందుకు అదే గ్రామానికి చెందిన సమీప బంధువు ఉపేందర్ షూరిటీగా ఉన్నాడు. బ్యాంకు సూచన మేరకు చోళ మండల ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కారుకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ ఏడాది జనవరి 30న కారు కొనుగోలుదారు పద్మ అనారోగ్యంతో మరణించింది. మరణానంతరం ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కిస్తీలు వసూలు చేయాల్సి ఉంటుంది. కానీ సదరు ఇన్సూరెన్స్ కంపెనీ కిస్తీలు చెల్లించకుండా మోసగించింది. కాగా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి కారు కాగితాలు బ్యాంకు ప్రతినిధులు ఇప్పించాల్సి ఉండగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీంతో కారు లోనుకు షూరిటీగా ఉన్న ఉపేందర్ బాధితురాలి పక్షాన వినియోగదారుల సమాచార కేంద్రాన్ని ఆశ్రయించాడు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకు ప్రతినిధులపై చర్యలు తీసుకొని వాహన పత్రాలను ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ వినియోగదారులను మోసగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, వారికి వాహన పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తే నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## మార్వాడీలు గోబ్యాక్ అంటూ స్థానిక వ్యాపారుల నిరసన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో వర్తక వ్యాపార వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో మార్వాడీలు గోబ్యాక్ అంటూ నిరసన చేశారు. ఈ సందర్భంగా వర్తక వ్యాపార వాణిజ్య సంఘం అధ్యక్షులు యాదగిరిగౌడ్ మాట్లాడుతూ శివ్వంపేటలో ఇప్పటికి ఉన్నవి కాకుండా కొత్తగా మార్వాడీ దుకాణాలు ఏర్పాటు చేయకూడదని గతంలో తీర్మాణం చేసి గ్రామపంచాయతీలో అందించడం జరిగిందని, అయినప్పటికి సదరు మార్వాడీ వ్యాపారులు అనుమతులు తీసుకుంటున్నామంటూ కొత్తగా వ్యాపారాలు నెలకోల్పేందుకు చూస్తున్నారని అన్నారు. మార్వాడీ దుకాణాల వల్ల స్థానిక వ్యాపారులు ఉపాది కోల్పోయి రోడ్డుమీదకి వచ్చిన పరిస్థితి నెలకొందన్నారు. మార్వాడీలు దుకాణాలు ఏర్పాటు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ వ్యాపార దుకాణా యజమానులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు




**ప్రజాపక్షం/గార్ల ;** అనునిత్యం ప్రజలతో మేలుగుతూ సమాజయస్సు కోసం పాటుపడే పోలీస్,ప్రెస్ మధ్య ఎల్లప్పుడు సత్సంబాదాలు స్నేహబావం ఉండేందుకు ప్రెండ్లీ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గార్ల బయ్యారం సిఐ రవిందర్ కుమార్ తెలిపారు. మర్రిగూడెం శ్రీ వేట వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని క్రీడా మైదానంలో ఆదివారం నాడు పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ టీమ్ నిర్నీత పది ఓవర్లలో 107 పరుగుల చేసింది. 108 పరుగుల లక్ష్యఛేదనలో ప్రెస్ జట్టు పది ఓవర్లలో 87 పరులుగు చేసి ఆల్ ఔట్ అయింది.పోలీస్ జట్టు విజయంలో ముఖ్యంగా గార్ల ఎస్‌ఐ సాయికుమార్ భారీ సిక్స్‌లు కొడుతూ యాబై రెండు పరుగుల వ్యక్తిగత స్కోరుతో ఆకట్టుకున్నారు. సిఐ రవిందర్ కుమార్ బ్యాటింగ్,బౌలింగ్‌లలో రానించి ఐదు వికెట్లు తీసి పోలీస్ టీమ్ విజయానికి ప్రధాన కారకులైయ్యారు.ప్రత్యేక అతిధిగా డోర్నకల్ సిఐ చంద్రమౌలి తన ఆటతో ఇరు జట్లలో ఉత్సాహన్ని కలుగజేసారు. పోలీస్ ప్రెస్ క్రికెట్ పోటీలకు సందర్బంగా అన్ని సౌకర్యాలు కల్పించిన పర్రిగూడెం సర్పంచ్ రాంమ్‌సింగ్ నాయక్‌కు పోలీస్ ప్రెస్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్‌ఐని కలిసిన బిఆర్‌ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/తొర్రూరు :** బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు నూతన ఎస్‌ఐగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన మ హేందర్‌రెడ్డిని నాయకులు కలిశారు. ఆదివారం తొర్రూరు ఎస్‌ఐ మహేందర్‌రెడ్డిని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసిమంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపిపితూర్పాటి చిన్న అంజయ్య, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ధరావత్ జైసింగ్‌నాయక్, కౌన్సిలర్లు పేర్ల జంపన్న, తూర్పాటి రవి, సింగిల్ విండో డైరెక్టర్లు జాటోతు టీకునాయక్, ధరావత్ బాలునాయక్, ఆరవ వార్డు బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న, మాజీ కౌన్సిలర్ గుగులోతు శంకర్, మాజీ సర్పంచ్ జాటోతు రమేశ్‌నాయక్, సీనియర్ నాయకులు బాలునాయక్, బొలగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలోని వార్తలపై అప్రమత్తంగా ఉండాలి: పసర ఎస్‌ఐ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** సోషల్ మీడియాలో కనిపించే ప్రతీ వార్తను నమ్మకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్‌ఐ తాజుద్దీన్ తెలిపారు ఏదైనా వార్త లేదా సమాచారం కనిపించినప్పుడు అది నిజమా అబద్దమా అనే విషయాన్ని ముందుగా నిర్ధారించుకోవాలి. నిజానిజాలు తెలుసుకోకుండా వార్తలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం వల్ల తప్పుడు ప్రచారం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు బాధ్యతీయుతాంగా వ్యవహరించాలి. సైబర్ మోసాలు తప్పుడు ప్రచారాల పట్లఅప్రమత్తంగా ఉండి సోషల్ మీడియానుజాగ్రత్తగావినియోగించాలని ఎస్‌ఐ తాజుద్దీన్ కోరారు.

## కల్కి భగవాన్ కల్యాణోత్సవంలో తూర్పు జయప్రకాశ్ రెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో పిఎస్ఆర్ గార్డెన్ లో కల్కి భగవాన్ భక్త బృందం ఆద్వర్యంలో కల్కి భగవాన్ మూర్తులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసెడెంట్ జగ్గారెడ్డి హాజరయ్యారు. కల్కి భగవాన్ దంపతుల విగ్రహా మూర్తులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ కల్కి భగవాన్ కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా కళ్యాణం నిర్వహిస్తున్న కల్కి భగవాన్ భక్త బృందాన్ని ఆయన అభినందించారు. కల్కి భగవాన్ ఆలయ కోసం స్థలాన్ని సేకరించామని ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆలయ నిర్మాణం కోసం తన పూర్తి సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా కల్కి భక్త బృందానికి జగ్గారెడ్డి హామిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ కల్కి భక్త బృంద సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త బయట వేస్తే జరిమానా తప్పదు

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** చెత్త బయట వేస్తే జరిమాన తప్పదని మున్సిఫల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి పట్టణంలో నేషనల్ హైవే ఆనుకొని ఉన్న స్మశాన వాటిక దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు చెత్త బయట చేసి వెళ్లారు. ఇట్టి స్థలాన్ని కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఉదయం శానిటేషన్ లో పరిశీలించి సీసీ కెమెరా ద్వారా పరిశీలించగా అటూ జైద్ ఏ ఐ బైట్ మంది హోటల్ వారు అని కనిపెట్టారు. షాప్ యజమానులతో మాట్లాడితే వాళ్లు అంగీకరించి చెత్తనీ వారితో ఎత్తడం జరిగినది. అంతేకాకుండా రూ. 5వేలు పెనాల్టీ వేయడం జరిగిందని తెలిపారు. ఇక మీదట షాప్ యజమానులు చెత్త బయట వేస్తే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి బారీ పెనాల్టీలు వేయడం జరగుతుందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో శానిటిరీ ఇన్స్పెక్టర్ సయ్యద్, సజీద్, అంబాజీ, వీరేశం, వార్డు జవాను , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ దంపతులకు వివాహ వార్సికోత్సవ శుభాకాంక్షలు

### శ్రీ మాద్రి దేవేందర్ రాజు

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** ఎండిఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ మాద్రి దేవేందర్ రాజు శ్రీమతి తులసీ లక్ష్మి లకు హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవను జీవిత లక్ష్యంగా తీసుకుని ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు స్పూర్తిగా నిలుస్తున్న ఈ ఆదర్శ దంపతులకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్బంగా వారి నివాసంలో ఎం.డి. ఆర్, యువసేన సభ్యులు కేక్ చేయించి వివాహ వార్సికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సంగారెడ్డి ఉద్యమాల పురిటి గడ్డ

### మాట తప్పితే తెల్లాపూర్ శిలాశాసనం వద్ద కట్టేసి రాళ్లతో కొట్టండి

### జహిరాబాద్ బుల్లెట్ ట్రైన్‌పై రఘునందన్‌రావు మౌనం వీడాలి

### టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సంగారెడ్డిది ఉద్యమ చరిత్ర అని భారతదేశ పోరాటం 1930లో జోగిపేట నుండే ప్రారంభమైందని టీఆర్ఎస్ వ్యవస్థాపక అద్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన జెండా పండుగకు ముఖ్యఅతిథిగా హాజరై ఇన్‌చార్జ్ కులబుర్ దయాకర్‌రెడ్డి ,సంఘమిత్ర ,శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**ఇదిరా మా చరిత్ర....**

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సంగారెడ్డి గడ్డపై పుట్టడం ఆదృష్టం.ఈ గడ్డకు ఉన్న చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర వాళ్లు తెలంగాణకు చరిత్రలేదని అంటే శిలాశాసనాలు గుడి కట్టి ఇదిరా మా చరిత్ర అంటూ చూపించాం, అని గుర్తు చేశారు. 1969లో సధాశివపేటలో ఉద్యమంలో కాల్పులు జరిగాయని ,సంగారెడ్డిలోనే ఉద్యమాలకు మొదటి అడుగు వేసిందని అన్నారు.

**ఫిక్సింగ్ రాజకీయాలు మానుకోండి:**

సంగారెడ్డి రాజకీయాలు ఫిక్సింగ్ రాజకీయాలని కవిత తీవ్ర విమర్శలు చేశారు. జగ్గారెడ్డి ,హరీష్‌రావు, దామోదర్, చింతా ప్రభాకర్, రఘునందన్‌రావు లు చూడడానికి వేరు వేరు పార్టీలో ఉన్న అందరూ ఒకటే 30 ఏళ్లుగా ఇక్కడ రాజ్యమేలుతున్న రాజకీయ పార్టీల ఎం చేశాయో చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ తెచుకున్న దే నీళ్లు, నిధులు, నియామకాల కోసం సింగూరు ప్రాజెక్టు 15 సంవత్సరాలుగా కుంగిపోతోంది. హైదరాబాద్‌కు నీరు అందిస్తూ 60 వేల ఎకరాలకు నీరు అందించే ప్రాజక్టును పట్టించుకున్న పాపాన్న పోలేదు. తెలంగాణ మొట్టమొదటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావు ఇక్కడ నుండే ప్రాతినిద్యం వహిస్తున్న పట్టించుకోలేదు అని ఆరోపించారు. దామోదర్ రాజనర్సింహ బావమరది 200 ఎకరాల భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి చెందుతున్న జహిరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ఇస్తామని ప్రకటించిన కేంద్రం ఇప్పుడు డీపీఆర్లో ఆ ఊసే లేదని అన్నారు. రఘునందన్‌రావు ఎందుకు మౌనం పాటిస్తున్నారని అన్నారు. ఇతర పార్టీలు సైతం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

**కీలక హామీలు....**

తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి రాగానే పాంచజన్యం పేరుతో ఉచిత విద్య, వైద్యం అందిస్తామన్నారు. వ్యవసాయానికి ప్రాదాన్యత నిస్తూ ప్రత్యేక ఆఫీసర్లను నియమిస్తామన్నారు. యువతకు 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ఉపాది కోసం 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు బ్యాంకుతో సంబందం లేకుండా సహాయం అందిస్తామని సామాజిక న్యాయం పాటిస్తాం అని కవిత హామిచ్చారు. ప్రైవేటు లో ఫీజుల మోత సర్కారు బడుల్లో ఉపాద్యాయుడు ఉంటే బడి ఉండదు. బడి ఉంటే ఉపాద్యాయుడు ఉండదు. సర్కారు దవాఖానాల్లో సూది ఉంటే , దూది ఉండదు. దూది ఉంటే సూది ఉండదు . పేదవాడికి వైద్యం అందనంత దూరానికి వెళ్లింది అని ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఒక అమ్మకి తన పిల్లలు పడే కష్టం తెలుస్తుంది. నేను ఇచ్చిన మాట తప్పితే తెల్లాపూర్ శిలాశాసనం వద్ద రాళ్లతో కొట్టండి అని కవిత సవాల్ విసిరారు.

## నేడు మృగశిర కార్తె.. చేపలు ఎందుకు తినాలి



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** భానుడి భగభగలు ఉక్కిరిబిక్కిరి అయ్యే ఉక్కపోతలతో జనాలను ఊపిరి స్వల్పకుండా చేసిన రోహిణి కార్తి ముగింపు దశకు చేరుకుంది. తెలుగు పంచాంగం ప్రకారం జూన్ 8వ తేదీ సోమవారం మృగశిర కార్తి అధికారికంగా ప్రారంభం కానుంది సూర్యుడు రోహిణి నక్షత్రం నుండి మృగశిర నక్షత్రం లోకి ప్రవేశించే కాలాన్ని మృగశిర కార్తెగా పిలుస్తారు. ఈ కార్తీ ప్రారంభమైందంటే చాలు ఎండలు తీవ్రత తగ్గి ఆకాశం మేఘావృతం అవుతుంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తొలి వానలు కురవడం మొదలవుతుంది. అందుకే ఈ కార్తి ను రైతులు వ్యవసాయ పనులకు శుభసూచకంగా భావిస్తారు. అయితే ఈ రోజున చేపలు ఎందుకు తినాలని చెబుతారు. దీని వెనకాల గల కారణాలేమిటో తెలుసుకుందాం. మృగశిర కార్తె అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది చేపల వంటకాలు ఈ రోజున ప్రతి ఇంట్లో చేపల కూర వండుకోవడం ఒక ఆచారంగా వస్తుంది. ఈరోజు చేపలు తినడం వెనక కేవలం సాంప్రదాయమే కాదు బలమైన శాస్త్రీయ ఆరోగ్య కారణాలు కూడా దాగి ఉన్నాయి. ఎండాకాలం నుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారినప్పుడు మానవ శరీరంలో ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోతుంది. ఈ శీతోష్ణస్థితి మార్పుల వల్ల జలుబు దగ్గు జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్ శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అస్తమ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చేపలు ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు విటమిన్లు ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించి బ్యాక్టీరియా వైరల్ తో పోరాడే శక్తినిస్తుంది. అంతేకాకుండా ఈ సీజన్లో చేపలు తినడం వల్ల శారీరక ఉష్ణోగ్రత సమతుల్యంగా మారి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. శాఖాహారులు ఈ రోజున చేపలకు ప్రత్యామ్నాయంగా బెల్లం ఇంగువ కలిపిన మిశ్రమాన్ని లేదా చింతచిగురు వంటకాలను తింటారు. మొత్తానికి మారే కాలానికి అనుగుణంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్దలు ప్రవేశపెట్టిన ఒక అద్భుతమైన జీవన శైలి విధానమే ఈ మృగశిర కార్తె.

## స్వాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన అడవి పరిశుభ్రత



**ప్రజాపక్షం/నర్సాపూర్:** మెదక్ జిల్లా అటవీ శాఖ, నర్సాపూర్ అటవీ పరిధి ఆధ్వర్యంలో స్వాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో చేపట్టిన అడవి పరిశుభ్రత కార్యక్రమం 6వ రోజుకు చేరింది. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత నర్సాపూర్ లక్ష్యంగా ఈ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా అటవీ అధికారి జోజి మార్గదర్శకత్వంలో, రేంజ్ అధికారి జి.దివ్య నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అడవిలోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, ప్రకృతిని కాపాడుకోవాలని ప్రజల్లో చైతన్యం కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సిద్ధి రామ్ సింగ్, పృథ్వీరాజ్, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, అర్బన్ పార్క్ సిబ్బంది మరియు స్వాన్ ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులతో పదవి బాధ్యతలు చేపట్టిన పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్



**ప్రజాపక్షం/రేగోడ్ :** హైకోర్టు ఉత్తర్వులతో జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాలతో రేగోడ్ పిఎసిఎస్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ రాజు యాదవ్, వైస్ చైర్మన్ రాధకిషన్,డైరెక్టర్లు, రాములు,సాయగౌడ్, సంగయ్య, టిక్యా నాయక్, బుజ్జి బాయ, ధర్మ నాయక్, మాట్లాడుతూ, హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. వారికి శాలువాతో సన్మానించారు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, చౌదర్‌పల్లి సర్పంచ్ సురేందర్, రేగోడ్ ,మాజీ సర్పంచ్ నర్సింలు,రేగోడ్ గ్రామ ఆధ్యక్షులు రాచోట్టి సభాష్, భూంరెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ మోహిజ్, ఎంపీటీసీ నర్సింలు, రైతులు ఉన్నారు.

## జెపి కాలనీ డివిజన్‌లో ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ పర్యటనలో మాద్రి వృథ్వీరాజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** పటాన్చెరు జెపి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఆదివారం శాసన సభ్యులు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యటన కార్యక్రమంలో మాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృషి డిఫెన్స్ కాలనీ ,గౌతమ్ నగర్ కాలనీలలో పర్యటించిన నాయకులు స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీల అభివృద్ధి మౌలిక వసతుల మెరుగుదలపై చర్చించారు. కాలనీలో ఉన్న సమస్యలను ప్రణాళిక బద్దంగా పరిష్కరించి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కుమార్ యాదవ్ ,మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్, మాజీ ఎంపిపి యాదగిరి యాదవ్, నర్రబిక్షపతి కాలనీ ప్రతినిదులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/మెదక్ :** ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో కోరారు. లోక్ అదాలత్ ద్వారా ట్రాఫిక్ చలనాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసలు, కుటుంబ, సివిల్ వివాదాలు తదితర అంశాలను పరస్పర అంగీకారంతో త్వరగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సమయం, ధనం ఆదా కావడంతో పాటు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియ నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ప్రజలు సంబంధిత కోర్టులు, న్యాయవాదులు లేదా పోలీసు అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సామరస్య పరిష్కారమే శాశ్వత పరిష్కారం అని ఎస్పీ పేర్కొన్నారు.

## సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ సహాయనిది నుండి మంజూరైన 13,48,500/ రూపాయల చెక్కులను మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గాని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కానీ మన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాలకి పార్టీలకి అతీతంగా ప్రతి ఒక్కటి ఇందిరమ్మ ఇల్లు కానీ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి కానీ సీఎం రిలీఫ్ ఫండ్ కానీ రేషన్ కార్డులు కానీ పార్టీలకతీతంగా ప్రభుత్వం అందించే పథకాలు అర్హులందరికీ అందుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్ల ఉప అధ్యక్షులు బలరాం డిసిసి జిల్లా కార్యదర్శిలు బాలకిషన్, అంజాగౌడ్, సర్పంచులు శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, వీరన్న,మన్నే నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, వార్డ్ మెంబర్ సత్యనారాయణ, ఎస్టీస్ ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ నాయక్, శ్రీకాంత్ పాపయ్య, జెమినీ భాయ్, వెంకట్, శ్రీను, బాల్‌రాజ్, రాజు నాయక్, ముజీబ్, సురేష్ సెట్, సురేష్ గుప్తా, ఉప సర్పంచ్ శ్రీకాంత్, పాపయ్య, నర్సింలు, సాయి బాబా, మదర్, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా సిఎం సహాయ నిధి



ప్రజాపక్షం / మందమర్రి : ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో పెద్ద భరోసాగా నిలుస్తోందని అదిలోపేట గ్రామ సర్పంచ్ నెండుగురి పున్నం పేర్కొన్నారు. మందమర్రి మండలంలోని అదిలోపేట గ్రామానికి చెందిన నెండుగురి సత్యనారాయణకు మంజూరైన రూ. 31 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అమలు చేస్తున్న ఈ పథకం ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు వరంలా మారిందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తక్షణ సహాయం అందడం వల్ల కుటుంబాలపై పడే భారాన్ని కొంతవరకు తగ్గించగలుగుతున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాలనువినియోగించుకోవాలని సూచించారు. ఉపసర్పంచ్ రాజన్న, కాంగ్రెస్ మండల నాయకులు ఆకుల అంజి, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై మాట్లాడలేక బిజెపి వ్యక్తిగత విమర్శలు చేస్తోంది

ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల గురించి మాట్లాడలేని బిజెపి నాయకులు వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ క్యాతనపల్లి మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. రామకృష్ణాపూర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కృషితో రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎన్‌టిపిసి విస్తరణ, చెన్నూరు జోడువాగుల సమస్య పరిష్కారం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భారీ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బిజెపి నాయకులు అభివృద్ధి అంశాలను పక్కనబెట్టి రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గోపు రాజం, బత్తుల వేణు, సత్యనారాయణ, సతీష్, రమేష్, సురేందర్, పుష్ప, దీప పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కిషన్ రావు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : మున్నూరు కాపు సంక్షేమ సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పెద్దపల్లి కిషన్ రావు ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులు నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ జిల్లాలోని మున్నూరు కాపులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి సామాజిక ఐక్యతకు కృషి చేస్తామని, యువత విద్యా, ఉపాధి రంగాల్లో ఎదిగేందుకు, వెనుకబడిన కుటుంబాల తోడ్పాటుకు పాటుపడతామని తెలిపారు. నూతన కార్యవర్గంలోని జిల్లా ప్రధాన కార్యదర్శిగా జగడం సత్యనారాయణ, కోశాధికారిగా మనిగొండ వెంకటేశం ఎన్నికయ్యారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా గడ్డల సురేష్, ప్రధాన కార్యదర్శిగా పిరిసింగుల కోటేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలిగా కుందారపు శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల హరిప్రియ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అనంతరం, జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి భూమి కేటాయించేలా కృషి చేసిన ఆసిఫాబాద్ మండల రెవెన్యూ అధికారి ఇట్యాల కిషన్ పుట్టినరోజు వేడుకలను నూతన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం పెద్దలు గజ్జి రామయ్య, ఆసిఫాబాద్ తాలూకా అధ్యక్షులు గాజుల జక్కయ్య, సిర్పూర్ తాలూకా అధ్యక్షులు సుంకరి తిరుపతి, జిల్లాలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కెజిబివి అడ్మిషన్ల మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### మంచిర్యాల జిల్లా విద్యాధికారి, అదనపు కలెక్టర్ చంద్రయ్య

ప్రజాపక్షం / మంచిర్యాల : కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని మంచిర్యాల జిల్లా విద్యాధికారి, అదనపు కలెక్టర్ చంద్రయ్య తెలిపారు. కెజిబివిలలో అడ్మిషన్లు పెంచే ఉద్దేశంతో, మరింత మంది బాలికలకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు మంచిర్యాల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో నిర్వహించే కెజిబివి అడ్మిషన్ల మేళాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేళాకు జిల్లాలోని 18 కెజిబివిల ప్రత్యేక అధికారులు, సర్టిఫైడ్ రిసోర్స్ టీచర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫైడ్ రిసోర్స్ టీచర్లు హాజరవుతారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాలయాలలో లభించే వసతులు, నాణ్యమైన విద్య, అక్కడ చదివిన విద్యార్థినులు సాధించిన విజయాల గురించి ఈ మేళాలో ప్రదర్శన ఉంటుందని డిఇఓ తెలిపారు. తద్వారా తల్లిదండ్రులు తమ కుమార్తెలకు నాణ్యమైన విద్య అందించేందుకు కెజిబివిలను తప్పనిసరిగా ఎంపిక చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేళా కోసం జిల్లా విద్యాశాఖ పూర్తి ఏర్పాట్లు చేసిందని, హాజరయ్యే తల్లిదండ్రులకు అల్పాహారం అందించడం జరుగుతుందని వివరించారు. అన్ని మండలాల నుండి విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ మేళాను దిగ్విజయం చేయాలని ఆకాంక్షించారు.

## వాంకిడిలో జియో సేవలు జీరో

ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండల కేంద్రంలో జియో నెట్‌వర్క్ పూర్తిగా స్తంభించిపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా సిగ్నల్స్ సరిగా అందకపోవడంతో కాల్స్ మధ్యలో కట్ అవడం, మొబైల్ డేటా పనిచేయకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయి. నెట్‌వర్క్ సమస్యల కారణంగా యూపిఐ చెల్లింపులపై ఆధారపడిన వ్యాపారుల లావాదేవీలు నిలిచిపోగా, విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు హాజరు కాలేకపోతున్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఫోన్ కాల్స్ కూడా సరిగా కలవకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి నెల రూ. 300కు పైగా రీఛార్జ్ చేస్తున్నామని, కానీ గత కొన్ని రోజులుగా సిగ్నల్ పూర్తిగా లేకపోవడంతో ఫోన్ ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడిందని వాంకిడికి చెందిన నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జియో టవర్ ఉన్నప్పటికీ సేవలు అందకపోవడం బాధాకరమన్నారు. సాంకేతిక లోపం కారణంగానే ఈ సమస్య తలెత్తిందని, వెంటనే జియో సంస్థ అధికారులు స్పందించి టవర్‌లోని లోపాలను గుర్తించి మరమ్మతులు చేపట్టి నెట్‌వర్క్ సేవలను పునరుద్ధరించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యం

ప్రజాపక్షం / వాంకిడి : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని దొడ్డిగూడ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, వాంకిడి మండల తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామ ఉపసర్పంచ్ దుర్గం భీంరావు కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. గ్రామాల పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ప్రతి రోజు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. అంతకుముందు ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సమస్యలపై వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఈత చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

ప్రజాపక్షం / జన్నారం : జన్నారం మండలం ఇందన్‌పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం ఈత చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడడంతో ఓ గీత కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన గాజుల నారాయణ గౌడ్ ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకు జారిపోవడంతో చెట్టుపై నుంచి కిందపడ్డాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గా యాలు కాగా, తోటి గీత కార్మికులు వెంటనే జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా, పరీక్షలు నిర్వహించిన వైద్యులు నారాయణ గౌడ్ రెండు చేతుల మణికట్టులు విరిగినట్లు నిర్ధారించారు. పేద కుటుంబానికి చెందిన గాజుల నారాయణ గౌడ్‌కు ప్రభుత్వం తక్షణ నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.



## యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దినకర్



ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి మండలంలోని కొన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా ఎరువును గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దుర్గం దినకర్ విమర్శించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ మండల వ్యవసాయ అధికారి ఇప్పటి వరకు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల విక్రయాలపై పర్యవేక్షణ చేయడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు ఎరువుల కోసం దుకాణాలపై ఆధారపడుతున్న సమయాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. గరిష్ఠ చిల్లర ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులు విక్రయిస్తున్న దుకాణాలపై వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చురుకుగా వ్యవహరించాలని కోరారు. స్థానిక రైతులు, సిపిఎం సభ్యులు పాల్గొన్నారు.

## నందుపా వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి


### ఎంఎల్‌సికి వినతి అందించిన గ్రామస్తులు



ప్రజాపక్షం / వాంకిడి : వాంకిడి, కాగజ్‌నగర్ ప్రధాన రహదారిపై నిర్మాణంలో ఉన్న నందుపా వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు ఎంఎల్‌సి దండే విఠల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వంతెన నిర్మాణ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. నందుపా వంతెన వాంకిడి మండలం, కాగజ్‌నగర్ ప్రాంతాల మధ్య రాకపోకలకు అత్యంత కీలకమైనదని, ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారని వివరించారు. వంతెన పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల సమయం, ధనం వృథా కావడంతో పాటు వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టసాధ్యంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వినతిని స్వీకరించిన ఎంఎల్‌సి దండే విఠల్ సానుకూలంగా స్పందించారు. ప్రజల ఎన్నో సంవత్సరాల ఆకాంక్ష అయిన ఈ వంతెన నిర్మాణం త్వరగా పూర్తవాలని కనర్‌గాం ఉపసర్పంచ్ జీవన్ దుర్గే కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## సిర్ప లింగం కళకు దక్కిన గౌరవం

### 50 వేల నగదు బహుమతి అందజేసిన సంజయ్



ప్రజాపక్షం/నిజామాబాద్ : జిల్లా కళాకారుడు, జిల్లా వాగ్గేయ కారుడిగా పేరొందిన ఆర్సపల్లి సిర్ప లింగం కళకు గౌరవం దక్కిం ది. ఆదివారం నగరంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘంలో మున్నూరుకాపు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎస్సెస్సీ, ఇంటర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాశరథి పాట ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానల మెంతో అనే పాటను ఆలపించటంతో వేదిక మీద ఉన్న అతిథులు మంత్రముగ్ధులయ్యారు. మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ రూ.50వేల నగదుతో సత్కరించారు.